క్లుప్తంగా

పందెంరాయుళ్ల అరెస్టు

ఎచ్చెర్ల క్యాంపస్: దసరా సందర్భంగా దుప్పల వలస సమీపంలోని తోటల్లో మంగళవారం కోళ్ల పందేలు రహస్యంగా నిర్వహిస్తున్నారు. ఈ విషయం తెలుకున్న ఎచ్చెర్ల ఎస్సై వి.సత్యనారాయణ, పోలీసులు ఆధ్వర్యంలో దాడి చేశారు. నిర్వాహకులైన కుశాలపురం పంచాయతీ యాతపేటకు చెందిన నలుగురిపై కేసు నమోదు చేశారు. ఏడుకోడి పుంజులు, రూ.3800 నగదు స్వాధీనం చేసుకున్నారు. దసరా సందర్భంగా జూదం, కోళ్ల పందేలు వంటి వాటిపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు.

నేడు గెడ్డకంచరాంలో జగనన్న ఆరోగ్య సురక్ష

జి.సిగడాం: మండలంలోని బాతువ ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గెడ్డకంచరాం సచివాలయంలో బుధవారం ఉదయం 10 గంటలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీపీ మీసాల సత్యవతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ హాజరవుతారన్నారు. గ్రామంలో ఉన్న దీర్ఘకాలిక రోగులు హాజరై వైద్య పరీక్షలు చేసుకోవాలని కోరారు.

మంత్రి ధర్మానను కలిసిన ఎస్టీ కమిషన్ సభ్యులు



మంత్ర ధర్మానకు జ్ఞాపికను అందజేస్తున్న ఎస్టీ కమిషన్ సభ్యులు

శ్రీకాకుళం రూరల్: ఎస్టీ కమిషన్ సభ్యులు వాబయోగి, వడ్డి ఉదయ్‌లు రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావును మంగళవారం ఉదయం పెదపాడులోని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దసరా శుభాకాంక్షలు తెలియజేసి జ్ఞాపికను అందజేశారు.

షిర్డీసాయికి దీపారాధన



స్వామికి దీపారాధన చేసిన భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: బాదుర్లపేట సాయిగిరి కొండపై షిర్డీసాయి నాథునికి భక్తులు దీపారాధనలు చేశారు. షిర్డీసాయి సమాధి చెందిన రోజును పురస్కరించుకొని సాయినామం, చరిత్ర పారాయణ జరిగింది.

చిన్మయ మిషన్‌లో కుమారీల పూజలు



కుమారీపూజలు చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: జెడ్పీ ఎదురుగా ఉన్న ఏపీ హెచ్‌బీ కాలనీలోని చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల సందర్భంగా కుమారీల పూజలు మంగళవారం జరిగాయి. స్వామి పరాత్మానంద సరస్వతి ఆధ్వర్యంలో చిన్నారులను కుమారీలుగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన దుర్గాహోమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కర్రసాముకు పూర్వ వైభవం తీసుకురావాలి



శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: కర్రసాము విద్యకు పూర్వ వైభవం తీసుకురావాలని పలువురు వక్తలు అన్నారు. నగరంలోని సొరంగడాల వీధి రామ మందిరం వద్ద బూర శ్రీరాములు శివతాలింఖానా ఆధ్వర్యంలో ఆయుధపూజ, శ్రీరాములు 99వ జయంతి కార్యక్రమాన్ని ఆతని మనుమడు మెగా శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ఆనాడు కర్రసాముపై యువతకు ఉన్న శ్రద్ధ ప్రస్తుతం తగ్గిందన్నారు. దీనికి పూర్వవైభవం తీసుకొచ్చే విధంగా వారి శిష్యులు, కుటుంబ సభ్యులు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కర్రసామును ప్రదర్శించారు. కర్రసాములో గోల్డ్ మెడల్ సాధించిన పిట్ట భాగ్య చంద్రయాదవ్‌ను ఘనంగా సత్కరించారు. మాజీ కౌన్సిలర్స్ పిల్లల నీలాద్రిరావు, అందవరపు రామారావు, పాంగ్రండి శంకర్, క్రీడాకారులు గాలి అర్జున్‌రెడ్డి, బూర శ్యామ్‌సుందర్, కోంట్రా ప్రసాద్, సారవిల్లి కోటి, జాడ కృష్ణ, పుట్టా అంజనీకుమార్, రామరాజు మాస్టారు పాల్గొన్నారు.

దుర్గమ్మకు ఘనంగా పూజలు

విజయదశమి సందర్భంగా దుర్గాదేవికి భక్తులు ఘనంగా పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. సోమ, మంగళవారాల్లో వాహన, ఆయుధ పూజలు చేశారు. కొంతమంది కొత్తగా దుకాణాలను, వ్యాపారాలను ప్రారంభించారు. నవరాత్రులు ముగింపు సందర్భంగా అమ్మవారికి రకరకాల నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.



శ్రీకాకుళం కల్చరల్: నానుబాలవీధిలో రాజరాజేశ్వరీగా విజయదుర్గ



శ్రీకాకుళం కల్చరల్: నానుబాలవీధిలో రాజరాజేశ్వరీగా విజయదుర్గ



శ్రీకాకుళం కల్చరల్: గుడివీధిలో పూర్ణాహుతి హోమం



శ్రీకాకుళం కల్చరల్: మహిషాసుర మర్దనిగా తుల్జాభవాని



శ్రీకాకుళం కల్చరల్: మొండేటివీధిలో రాజరాజేశ్వరీగా లలితాదేవి



శ్రీకాకుళం కల్చరల్: గుడివీధిలో నలినాక్షిగా అమ్మవారు



శ్రీకాకుళం కల్చరల్: నక్కవీధిలో గులాబీలతో ఉమాదేవి



శ్రీకాకుళం కల్చరల్: బాకర్‌సాహెబ్‌పేటలో మహిషాసురమర్దనిగా దుర్గామహాలక్ష్మి



శ్రీకాకుళం కల్చరల్: పాండ్రంగివీధి కామాక్షి దేవికి పూలతో అలంకరణ



శ్రీకాకుళం కల్చరల్: బలగ భద్రమ్మతల్లి అలంకరణ



శ్రీకాకుళం కల్చరల్: పాలకొండ రోడ్డులోని విజయగణపతికి ప్రత్యేక అలంకరణ



శ్రీకాకుళం కల్చరల్: ప్రత్యేక అలంకరణలో ముత్యాలమ్మతల్లి



శ్రీకాకుళం కల్చరల్: మహిషాసురమర్దినిగా బాలత్రిపుర సుందరి దేవి



శ్రీకాకుళం కల్చరల్: బలగలో చండీహోమం నిర్వహిస్తున్న దృశ్యం



అరసవల్లి: అసిరితల్లి అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



ఎచ్చెర్ల క్యాంపస్: కుశాలపురం దుర్గామహేశ్వరి ఆలయంలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు



ఎచ్చెర్ల క్యాంపస్: కేకేపేటలో అమ్మవారికి ప్రత్యేక పూజలు



జి.సిగడాం: వాండ్రంగిలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు



ఎచ్చెర్ల: లావేరులో పూజలు అందుకుంటున్న అమ్మవారు

అభివృద్ధి పరుగులు

- 17 సచివాలయాల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం' పూర్తి
- ఆయా గ్రామాల్లో 65 పనులు మంజూరు
- రూ. 3.40 కోట్ల కేటాయింపు



పెదగనగళ్లపేటలో నిర్మించిన సీసీరోడ్డు, కాలువలు

శ్రీకాకుళం రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. కార్యక్రమంలో భాగంగా వెళ్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులకు జనం నీరాజనాలు పలుకుతున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేయడంతో పాటు నాలుగున్నరేళ్లలో చేకూరిన లబ్ధిని నాయకులు వివరిస్తున్నారు. అలాగే సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరిస్తున్నారు. శ్రీకాకుళం రూరల్ మండల పరిధిలోని 17 సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమం పూర్తయ్యింది.

భారీగా నిధులు మంజూరు

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పేరకుపోయిన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. కార్యక్రమం పూర్తయిన ప్రతి సచివాలయానికి అభివృద్ధి పనుల కోసం రూ. 20 లక్షలు మంజూరు చేసింది. మండలంలో కార్యక్రమం పూర్తయిన 17 సచివాలయాల పరిధిలోని గ్రామాలకు 65 అభివృద్ధి పనులు మంజూరయ్యాయి. అందులో 39 (పీఆర్) సీసీ రోడ్లు, 26 (ఆర్‌డబ్ల్యూఎస్) మంచినీటి కల్పన పనులు, కాలువ నిర్మాణాలతో పాటు విద్యుత్ స్తంభాల ఏర్పాటు, విద్యుత్ లైన్ల మరమ్మతులకు మూడు కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరయ్యాయి.

అభివృద్ధి పనులు పూర్తి..

ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో శిలగాం, శింగువలస, సింగుపురం, కనుగులవానిపేట, నైరా, భైరి, కళ్లేపల్లి, పెదగనగళ్లపేట, లంకాం, అలికాం, రాగోలు, తండేవలస, వాకలవలస, సానివాడ పంచాయతీల పరిధిలో గల గ్రామాల్లో సీసీ రోడ్లు, కాలువలు, మంచినీటి పైపులైన్ల పనులను పూర్తిచేశారు. వీటికి గాను సుమారు రూ. 90 లక్షలు వెచ్చించారు.



నైరా పంచాయతీ వెంకటాపురంలో సీసీ రోడ్డు నిర్మాణం



వాకలవలసలో నిర్మించిన కాలువ

మంత్రి ధర్మాన ఆదేశాలతో చకా చకా పనులు



శ్రీకాకుళం ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రసాదరావు నేతృత్వంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం కొనసాగుతోంది. గ్రామస్తుల కోరిక మేరకు అభివృద్ధి పనులకే ప్రాధాన్యత ఇవ్వమన్నారు. ఎక్కడెక్కడ రోడ్లు, డ్రైనేజీలు, పైపులైన్లు ఇతరత్రా పనులు పాడయ్యాయో వాటికే సచివాలయాల ద్వారా మంజూరైన రూ.20 లక్షలను ఖర్చు చేయాలని సంబంధిత శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ధర్మాన ఆదేశాలతో పనులన్నీ నాణ్యతా ప్రమాణాలతో జరుగుతున్నాయి.

శిమ్మ రామ్మోహన్, ఎంపీడీవో, శ్రీకాకుళం

అభివృద్ధి పనులు చేసుకున్నాం



నైరా పంచాయతీ పరిధిలోని వెంకటాపురంలో అభివృద్ధి పనులు జరిగాయి. గడిచిన ప్రభుత్వ హయాంలో గ్రామంలో నడవాలంటే చాలా భయం వేసేది. గ్రామం అంతా మట్టిరోడ్డే. వర్షాలు పడితే మాత్రం ఎక్కడికక్కడే గుంతలు కనబడేవి. ఇప్పుడా పరిస్థితి లేదు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రూ.13 లక్షలతో సీసీ రోడ్డు ఏర్పాటు, రూ.5 లక్షలతో గ్రావెల్ రోడ్డు, మరో రూ.5 లక్షలతో డ్రైనేజీ పనులు జరిగాయి.

– బొబ్బాది చంద్రమౌళి, నైరా పంచాయతీ

గ్రామాల అభివృద్ధే ధ్యేయం



గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

- ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గ్రామాల ప్రగతికి కృషి చేస్తోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రూ.40 లక్షలు ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో కేశవరాయనిపాలెంలో నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల స్వరూపాలు పూర్తిగా మారాయని, గ్రామ స్వరాజ్యం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. గ్రామం యూనిట్‌గా సచివాలయ భవనం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, అంగన్‌వాడీ కేంద్రం వంటి అనేక నిర్మాణాలు జరిగాయన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి ఈ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, వైస్‌ఎంపీపీలు అలుపన రమణమ్మ, లుకలాపు శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బూరాడ చిన్నారావు, నాయకులు చాంద్‌బాషా, యాగాటి ఆదినారాయణ, ఎంపీడీఓ సురేష్, పీఆర్‌ఏఈ అప్పన్న, హౌసింగ్ ఏఈ అప్పలనాయుడు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు కృతజ్ఞతలు

నరసన్నపేట: జిల్లాలో ఉన్న గుర్తింపు పొందిన చర్చి పాస్టర్లకు ప్రతినెలా గౌరవ వేతనం ఇచ్చి ఆదుకుంటున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జిల్లా పాస్టర్ల సంఘం ప్రతినిధులు కిరణ్ కుమార్, జార్జి ముల్లర్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం నరసన్నపేటకు వచ్చిన వీరు స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమను అన్ని విధాలా ఆదుకుంటుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్న ప్రభుత్వానికి అండగా ఉండాలని పాస్టర్లకు విజ్ఞప్తి చేశారు. కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ఆరంగి మురళి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.